No. M. R. 3152
LICENCE NO. 4.
Estd. 1930

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY NELLORE (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటం 19 సంచిక 22 | శుక్రవారం 28-5-48 — నెల్లూరు | వెల 0-2-0

## నైజాం ప్రశ్న ఇంకొక వారానికి వాయిదా?

హైదరాబాద్ ప్రధానమంత్రి లాయక్ అలీ పండిట్ నెహ్రూతో సంప్రదింపు తన సంభాషణల నుండి నైజాముకు నివేదించి ... హైదరాబాద్‌కు తిరిగి పోయ్యారు. ఆ రాబోవేళం గోరిన నీ ఒప్పుకోరని అనుకుంటున్నారట. ఏసంగతి ఒకవారం రోజులతర్వాత ... ఢిల్లీకి పోయి తెలియపరుస్తారట. అయినా అధికార పూర్వకంగా ఏ ప్రకటించబడలేదు.

# నైజాం మూర్ఖత్వానికి తీవ్ర ప్రతీకారం అత్యవసరం ★★★

నైజాం తన దారిని గూర్చి చర్చించి, నిర్ణయించుకొని, పెళ్లడించుటకు భారత ప్రభుత్వమిచ్చిన గడువు 24 తేదీతో తీరిపోయింది. ఇప్పుడు అందరిదృష్టి మహోన్నతమైన కేంద్రీకృతమైవుంది. భారత ప్రభుత్వం యిచ్చిన గడువులోగా నైజాం తెముంకపోతే తీసుకొనదగు చర్యలను గూర్చి చర్చించుటకు మంత్రి వర్గం 24 తేది సమావేశమయింది.

**• ఆసేతు హిమాచల పర్యంతం •**

★ నైజాం సమస్య రాయబారాలతో తెగదు

★ కమ్యూనిష్టుల అరాచకానికి ప్రతిచర్య

★ మద్రాసు రాష్ట్రంలో భారత ఆహారమంత్రి

22 తేది మద్రాసు బొంబాయి మెయిలును రజాకార్లు ముట్టడించి ప్రయాణీకుల పాణ, మాన, విత్తాలను దోచుకొన్న సంఘటన. అందులో యీ దోపిడి నైజాం పోలీసు మద్దతుతో జరిగినదన్న విషత్వంతో యుద్ధంచేయడమో యీరెంటిలో ఏదో ఒకటి నిర్ణయం కావలసివుంది. ఇన్నాళ్ళూ భారత ప్రభుత్వం మహోన్నాతంతో సంభాషణలు సాగిస్తున్నా. వాటిని ఏమాత్రం లెక్కచేయక వ్యవహరిస్తున్న ... వ్యవహరిస్తున్న నైజాంకు తగిన తీవ్రమైన ప్రతిక్రియ అత్యవసరం. భారతప్రభుత్వం వెంటనే యీ ప్రతిక్రియ ... గడం అత్యంతవసరం.

మద్రాసునుండి ఢిల్లీకి ... రైళ్ళు ఆగిపోయ్యాయి. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నైజాం నుండిగాక, వాల్టేరు మీదుగా నడుస్తున్నది. శుక్రవారంనుండి ... మిలిటరీ సహాయంతో నైజాంగుండా ...

• • •

భారత కమ్యూనిస్టుల అరాచకచర్యలు దిన దినానికి మితిమీరిపోతున్నాయి. ప్రజాసానుభూతి పూర్తిగా కోల్పోయిన వీరు ప్రజలనే హింసించ పాల్పడుతున్నారు. మన రాష్ట్రంలో ముఖ్యంగా మలబారు, కృష్ణాజిల్లాలలో వీరి దౌర్జన్యకృత్యాలు పెరిగిపోతున్నాయి. ఏవిధంగానైనా ప్రభుత్వాన్ని సాయుధంగా ఎదుర్కొని తమ అకృత్యాలను బాహాటంగా సాగించ ప్రయత్నిస్తున్నారు.

మొన్న 21 తేది సాయుధులైన కమ్యూనిస్టులు మలబారు ఎక్స్‌ప్రెస్‌ను ఆపి, దానిలో వున్న కమ్యూనిస్టు ఖైదీలను విడిపించుకొని తప్పించుకొని పారిపోయ్యారట.

18 తేది మునగాల పరగణా నేమత్రిగ్రామంలో ఒక సంస్థాన కాంగ్రెస్ కార్యకర్తల గుంపుపై కమ్యూనిస్టులు చేతిబాంబు విసరగా యిద్దరు కాంగ్రెస్‌వాదులు మరణించారు. 22 మందికి గాయాలు తగిలాయి.

దీనికి తోడుగా, దళ్ల ... కన్నెకల్లులో ... జరుగుతున్న కమ్యూనిస్టు మీటింగ్ వద్దకు పోలీసు పోగా వారిని ... రాళ్ళతో కొట్టారు. కాల్పు ... సాగించవలసి వచ్చింది.

ఈవిధంగా ... రోజు అనే మైన అరాచక కృత్యాలు ... మద్రాసు ప్రభుత్వ తీవ్ర ... కృష్ణాజిల్లా ... లింగగిరి పరగణా ... జిల్లా ... కల్లోల ప్రాంతం ... గవర్నర్ ... ఆర్డినెన్సు ప్రకటించింది. ఆన 25 తేది ... పోలు మొదలుగునవన్నీ ... వస్తువు. వీరి ... అనుమానమున్నా ... మన కమ్యూనిస్టుల అణచివేతం సాగిస్తున్నా యివేగదా.

ఎప్పుడు ... ప్రభుత్వమే ఏమి చెయ్యగలదు. ప్రజలు సహకరిస్తేనే ... చేయగలుగుతుంది. అందువల్ల వీరి అరాచకచర్యలరికట్టడంలో ప్రజలు తమ సహాయాన్నివ్వడం ఎంతయినా అవసరం.

• • •

కొరవ 12 వ పేజీలో



బురగలోనేవుండే ఒత్తిడిని కొలిచే యంత్రాన్నిగూడా కనిపెట్టారు అలాంటి యంత్రాన్ని మొన్న లండన్ యింపీరియల్ కాలేజి ఆఫ్ సైన్సు ప్రదర్శనంలో ప్రదర్శించారు. నల్లు బురగలోనవుండే ఒత్తిడిని కనుగొనడం ఈ చిత్రంలో చూడవగును.

...యం భారతప్రభుత్వానికి తెలిసినతర్వాత పరిస్థితి అత్యంత విషమరూపందాల్చింది. అంతకుముందే రాజీపంధివున్న విధానాన్ని విశదపరచుటకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ హైదరాబాద్ ప్రధాని లాయక్ అలీని ఢిల్లీ ఆహ్వానించారు.

పండిట్ నెహ్రూ, సర్దార్ బల్‌దేవ్‌సింగ్‌గారలు క్లిష్టాతిక్లిష్టంగా పరిణమిస్తున్న హైదరాబాద్ విషయమై తీసుకొనదగు చర్యలవిషయమై సర్దార్ పటేల్‌తో సంభాషణలు జరుపుతున్నారు. భారతప్రభుత్వం సూచించిన మార్గాల అమలుపరచడమో, ప్రభు... నైజాం యిప్పుడుమాత్రం దానికి ఒప్పుకొంటుందా? నైజాం ఒప్పుకోనేదేమిటి? కాశిం రజ్వీ ఒప్పుకోనిస్తాడా?

రాయబారాలు పనిచేయవనే ... మౌంట్‌బాటన్ ఆహ్వానాన్ని నైజాం తిరస్కరించినప్పుడే పోయింది. ఇప్పుడు ... అవకాశమివ్వటానికే లాయక్ అలీని ఢిల్లీ పిలిపించడం. అదీ విఫలమైతే భారతయూనియన్ ... తీసుకొంటుంది.

మొన్నటి రజాకార్ల చర్యనుబట్టి, మతమూర్ఖంతో...

భక్తిలోనే ముక్తి ★ ఇది నిరూపించుటకే



గగ్గయ్య • సి. యస్. ఆర్
ఋష్యేంద్రమణి
నటించిన
మురళీ పిక్చర్సువారి

భక్త శ్రీయాళ

ఆంధ్రదేశమంతా ప్రదర్శించబడుచున్నది
తరుణమును జారవిడువక
కన్నులారా చూచి ధన్యులుగండు.

వివరములకు—
మురళీపిక్చర్సు.
మద్రాసు. 14.

ఆంధ్ర
ఫేమస్ ఫిలిం ఎక్స్‌ఛేంజ్
నెల్లూరు.

రాయలసీమ
శ్రీహనుమాన్ ...
గుంతకల్లు

# వేలు, లక్షలు ఆదాయంగల భాగ్యవంతులగు రాజకీయ బాధితులకు అయిదెకరాలిచ్చి సత్కరించాల్సిన అవసరంలేదు.

భారతజాతీయ కాంగ్రెసునాయకత్వాన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, అష్టకష్టాలనుభవించిన స్వాతంత్ర్యయోధులకు మదరాసు ప్రభుత్వం అయిదెకరాలిచ్చి, సత్కరింప నిశ్చయించింది. ఈ సత్కారంకోసం "నేను రాజకీయబాధితుడ్ని" అని ప్రభుత్వానికి తెల్పుకోవాలి. ఇది సరిగాదని, యీ వివరాలన్నీ ప్రభుత్వమే సేకరించాలని, ఆ సత్కారం గూడా సేవాతారతమ్యాన్నిబట్టి జరగాలని, కేవలం జైలుకెళ్ళినవాళ్ళకేగాక అనేక రంగాల్లో కృషిచేసిన బాధితులందరికీ యీ ప్రతిఫలం ముట్టాలని యీవ్యాసంలో ప్రభుత్వానికి అమూల్యమైన సలహాలిచ్చారు. ఈ సలహాలను ప్రభుత్వం పాటించడం ఎంతైనా అవసరమని మా అభిప్రాయము.

— సంపాదకుడు.

## శ్రీమతి పొణకా కనకమ్మ ★ శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ

దేశస్వాతంత్ర్యముకోసం అసాధారణ త్యాగముచేసి పోరాటమున విజయముసాధించిన రాజకీయబాధితులకు సన్మానార్థము భూములు పంచాలనుచేస్తామని ప్రభుత్వము ఉత్తరువులుచేసింది. ప్రశంసనీయమైన విషయము. నిజానికి వీరిని రాజకీయ బాధితులు అనుటకంటె దేశారాధకులు, జాతీయవీరులు అనుట యుక్తము. స్వాతంత్ర్య విప్లవ మహాసమరములో తమధనాలు ధారపోస్తూ వీరు నిర్వహించినపాత్ర అద్భుతమైనది. వీరి సేవాత్యాగములు అసమానమైనవి. అట్టి వీరులను, త్యాగులను "చంద్రునకు నూలుపోగన్నట్లు" శక్తికొలది సన్మానించుట వీరి పూజచేయుట అవశ్యమేకాదు, కర్తవ్యము. కూడా ఈ 'వీరపూజ' వివిధదేశాలలో, వివిధరంగాలలో అన్ని యుగాలలోను, బహువిధాలతో ఆరాధింపబడినది. ధర్మముకోసము, సత్యముకోసము, ప్రజాకళ్యాణము కోసము సేవాతత్పరులైన మానవీయులు ఎవరయినను వంద్యులు. మదరాసుప్రభుత్వము సముచితముగా ముందడుగువేస్తున్నందుకు మా ధన్యవాదములు.

అయితే ఈ సందర్భములో కొన్ని ముఖ్యవిషయాలు విధిగా గమనించవలసియుంటుంది. ఈ వీరపూజా సత్కారము చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన, ప్రజలపైనకూడ వున్నది: వాస్తవానికి "మేము రాజకీయబాధితులము, మేము ఇంత దేశసేవచేసినాము, కాన మమ్ములను కనికరించి, గుర్తించి, ఆదరించవలసినది" అని ప్రభుత్వమును భిక్షవేడవలసిన ప్రజాసేవకులుకారు. ప్రభుత్వమే ఎంకిరించి సేకరించి, సన్మానముచేయాలి. అటు తమప్రభుత్వ కాఠోర్యాలు ఉత్తరువులు ఇస్తూ, ఇటు కాంగ్రెసు సంఘాలకూడా సహకారము కోరవచ్చును. ఓటర్లలిస్టులో, రేషనుకార్డులు రోజులమీద తయారు చేయించిన ప్రభుత్వము, దేశారాధకులసంఖ్య తెలుసుకోలేకపోదు. ప్రజలుకూడ ఈ విషయములో తమబాధ్యత పూర్తిగా గ్రహించాలి. స్వాతంత్ర్య పోరాటములో జైలుకుపోయిన ప్రతిఒక్కరుకూడా సంపూర్ణముగా గౌరవింపబడేటట్లు, సన్మానింపబడేటట్లు చూడాలి. ఈసందర్భములో లేశమైన పొరపాట్లు జరుగకుండా పరస్పరము సహకరించాలి. కాని ఇంతవరకు జిల్లాలలో రాజకీయబాధితులనుండి పూర్తిగా దరఖాస్తులైనా రాలేదేమోనని మా సందేహము. అధికార్లకువంపితే క్రిందిసోపానాలుదాటి పైకిపోయేవరకుకొన్ని అంతా పంపాలేకుండాపోతున్నవేమోననికూడ మా భయము. కొందరికసలు ఈ విషయమే సమగ్రముగా తెలియదు. అట్టివారలలో కొన్ని మావద్దకువస్తున్నవి. వారికి దరఖాస్తుల వికరము, వానిగడువుకూడ తెలియకపోవచ్చును. ఒకవేళ దరఖాస్తుగడువుతెలియక అతడుగడువు దాటిపోతే అనధికార సలహాసంఘాల వరకైనా దృష్టి ముందు అవ్యక్తులు నిలువకపోతే, వారివిచారణలోకి నాట్లరాకపోతే అట్టివారిగతియేమి? ప్రభుత్వపు రీతా


ష్టలు వహిస్తూ ప్రపంచయుద్ధంలో కోల్పోయిన మనుష్యులెందరో నష్టాలు వివరాలన్ని కొరకవచ్చునుగాని సత్యాగ్రహయోధుల సంఖ్యలు ఎక్కడ లభ్యముగా గలవు? ఇది జాతీయప్రభుత్వము పూర్తిశ్రద్ధతో విచారించవలసిన అంశమని మానమ్మకం.

సత్యాగ్రహరంగంలో పెరుపేరులు శ్రీమంతులు కూడ ఇంటువుంచుకొనలేకుండా పోరాడినారు. ఒక్క రేడికమీద తలెయిుదు "జలి"అయినారు. యెన్నో కుటుంబాలు అపహతియైపోయినారు. యెందరో ప్రాణాలు ధారపోసినారు. ఆస్తులు కోలుపోయినారు. పదవులు వదలిపెట్టినారు. ఆరోగ్యాలు పాడుచేసుకున్నారు. ఇటువారు గౌరవించదగినవారే. కాని పేదవారికి భుక్తిగూడ ప్రశ్నయే. స్వరాజము వస్తుందా మారుతుంటే తాము అర్హోర్పణముకావాలి. పేదవారు ఈ ఉద్యమములో పడిన బాధలు వర్ణనాతీతము. సమస్తసంపదలు కోలుపోయి పేదలైనవారి యిక్కట్లు భగవంతునికే తెలియాలి. ధనవంతులకు ఈ ఆర్థికబాధలేదు.

రాజకీయ బాధితులకు భూముల నిచ్చేవిషయంలో ప్రభుత్వం ఈసందర్భాలు ముఖ్యంగా గమనించాలి. జమీందారీవిధానం రద్దు చేసి, భూస్వామ్యవిధానం మన్నపట్టి, స్వామ్యవాదాన్ని దృష్టిలో పంచదలచేం. ఎకరాలుగల భూస్వాములకు, వేలలక్షల ఆదాయంగల భాగ్యవంతులకు భూములుఇచ్చి బహూకరించవలసిన అగత్యములేదని మా అభిప్రాయము. ఎకరాలేనివానికి, ఏబది ఎకరాలున్నవానికి అయిదు ఎకరాలివ్వవలసిన పనిలేదు. శ్రీమంతునికి ఒక్క దర్శ్యపాదము, ఒక్క పుష్పాంజలి, ఒక్క సేవోర్చ్వ చాలదా? అతనికిచ్చే ఐదుఎకరాలతో ఒక్క పేదకుటుంబం బ్రతుకుతుందిగదా! త్యాగంచేసినవారిలో నేడు ఏకొందిమంది మాత్రమే పదవులలోనికి వచ్చినారు. అనేకులు దూరంగానే వుండిపోయినారు. పెక్కుంద్రు ఇంకను అజ్ఞాతంగానూ ఉంటున్నారు. వారికెట్టి సత్కారాలు, ప్రతిఫలాలు అందలేదు. అందరూ పదవులలోనికి రావలెననికాదు. పదవులు అన్నదము సాధ్యమనికాదు మా తాత్పర్యంకాదు. వారు ప్రతిఫలాపేక్ష రహితంగానే ఈత్యాగాగ్నిలో దుమికినారు. అతే సన్మానసత్కారాలు జరిపేసందర్భంలో మాత్రం ఈ తారతమ్య వివక్షతపాటించడం ప్రజా ప్రభుత్వం విధి. ధర్మము. ఉద్యోగాలు ఇచ్చేసందర్భాల్లోగూడ ఈ వివక్షత ఎంతైనా అవశ్యకము.

ఇంకోవిషయము: ఎంతకాలమునుండి ఉద్యమములో సేవచేస్తున్నారు. ఎన్నిమారులు జైలుకుపోయినారు? ఎన్నాళ్లు శిక్షలు అనుభవించినారు. ఇట్టివి వివరాలేవు ప్రభుత్వప్రకటనలో. ఈతారతమ్యాన్నిబట్టి ప్రభుత్వప్రకటన జరుగదు. ఉన్నవాళ్ళు-లేనివాళ్ళు అనే పద్ధతిలోగూడ ఈ సత్కారింపుకాదు. ఎన్నోఏండ్లనుండి ఉద్యమంలో అంకితమైపోయిన వాళ్ళు, ఎన్నోమారులు జైళ్ళలో మ్రగ్గిపోయినవాళ్ళు, ఎన్నోసంవత్సరాలు శిక్షలు అనుభవించినవాళ్ళు ఒకే తరగతిలోకివస్తారు. ఐదుఎకరాల పన్నాదను భూస్వాముల్ల ముచ్చటగా ముద్రలు వేయించుకున్నవాళ్ళు మోజుకు బిరుదులుతగిలించుకున్నవాళ్ళు, వదిపెద్ద స్థితో ఎత్తుకుపైఎత్తులు వేసేవాళ్ళుఅంతా ఒకేతరగతిలోకి వస్తారు. జైలుకుపోయినవారు. ఐదుఎకరాల ప్రథమంలో. ఐదుఎకరాలయింపి భూములు. డబ్బున్నవాళ్ళకు ఈభూములు యివ్వరని, జైలుకుపోవటమే ముఖ్యంకాదని, చిరకాలంగా ఉద్యమంలో శ్రమపడినవారంతా రాజకీయబాధితులేనని అన్నారు.

మిగతా 11 వ పేజీలో—



# నెల్లూరు పట్టణం ముచ్చట్లు

— విమర్శకుడు —

## పోట్లపూడి ప్రొక్యూర్ మెంట్

ప్రొక్యూర్మెంటు అల్లరి పడకోవాలంటే రామమూర్తి వంటి పోలేరమ్మ (ఆయువన్న మాటేమిటండి) ప్రొక్యూర్ మెంటుకు పంపాలి.

అసలువిషయమిది:- రెంటాలూరి రామమూర్తి పెద్దారు. ధర్మమూర్తిగారు. పరిపాలనా తక్కువే గ్రామమంతా లేపల్లి కుదుర్చుకున్నారు. పైపాడు మిల్లు దారుకు అగ్రిమెంటు చేశారు. పంచదారముగూడా తెచ్చి పొగ్గో తలావరి రూపాయలుయిచ్చారు. వాళ్ళందర్లు గోతాలు వచ్చినవి. కనుమూరు రుక్మిణమ్మ ధాన్యం కొలుస్తుంటగా యీ పోలేరమ్మ జగ్గయ్యలారీలతో ఇచ్చాంటో. మనుష్యులతో ఆయనలాదాకు హెచ్చు కుండాలని చెప్పంటే కొంతపాటింతో చూశారు. కొలుస్తున్న వాటికి అడ్డువచ్చి దాం దాం చేసి పరిసరంలో పురాణ అపామమిచ్చిరు. అప్పడు, స్నేహితుడు పవ జగ్గయ్యకు తప్ప మరెవ్వరికి కొలవరాదని అంటించారు.

ఇందులో మాయాశేషాలు నాలుగు: ❶ రైతులు ఏర్పాటుచేసుకొన్న పైపాటి అపామని కుర్దుకలిసి జగ్గయ్యకియ్యాల్సిన కారణమేమిటి? అతను బ్లాక్ మార్కెట్ దారుడా- జగ్గయ్యమాత్రం పెద్ద మనిషా? పదండి పల్లెల్లోకి ఎంతమంది కావాల్నె సాక్ష్యంచెప్పిస్తాను. ఎంత హెచ్చువెట్టి కొన్నారో. ఎందరకు 'ఆ' హారాలిచ్చారో తెలుస్తుంది. ఈసంగతి రామమూర్తిగారికి తెలియదా? వెంకటస్వామి నాయుడుగారెరుగరా? పట్టుకొన్న కల్తన్నరగమనండి తెలుస్తుంది. కాబట్టి పైపాటి మిల్లుదారు బ్లాక్ మార్కెట్‌దారైతే రైతెన్ను లేసేల్ చెయ్యమనండి అంతేగాని అతనికివ్వగూడదు, యితన్నిమని చెప్ప దానికి ఇది యేలాటకారణాలేగాని మాదానింపరిపోదు. పోని యిక్కడనేగాదు యీ రామమూర్తిగారి అభిమానం బ్లాంగమార్కెట్‌లో పోతున్న ధాన్యాన్ని పట్టుకొన్నప్పుడు కోర్టుకు పోటుపెట్టాలంగాని, జగ్గయ్యమిల్లుకు మాత్రం ఎందుకుపోవాలి? ఇది కలెక్టర్ నోటీసుకుగూడా వచ్చినవిషయమేగదా?

❷ హెచ్చుకొంపాతంలింపి అతిపిస్తున్నవ్యతిరిక్ని జగ్గయ్య కొంపాతంచేతనే ఎందుకు కొలిపిందారు? ఆరమం తూముకు ఒకసేరు పెచ్చున్నదని రైతులు చెప్తున్నారు. గ్రామాధారపరికరం గ్రామంలోవుంటే కుంచంచేత ఎందుకు కొలిపించలేదు. అది చెక్‌చేసే తక్కువుంటే వింతమోసవచ్చు. కావున ఇది రెండవ తప్పు.

❸ జగ్గయ్య మనుష్యంచేతనే ఎందుకు కొలిపించారు? మనంలకారులో ఏధాన్యంగాన్నా అంగిటిలాకు కొలుస్తారా? విక్రియందుకానే అపామి కొలుస్తారా? ఆధారమేమిటంటే గ్రామంలోవుండే దళారి కొలవడం రివాజు. ఈవిధంగా జగ్గయ్యమనుషులు కొలిచినందువల్ల ఎక్కువ ధాన్యం మాక్కుపోయినారని రైతులు చెప్తున్నారు. దీనికేం వంటాయని?

❹ అన్నిటికంటే పెద్దది ప్రొక్యూర్మెంట్‌లో ప్రభుత్వంలో అధికారి ఏవిధంగా మెలగవలెనో తెలియక పోవడం. అన్నిటికంటే యిదిపెద్దతప్పు- రైతుల్ని యితను కుక్కలకంటే హీనాతిహీనంగా చూశారు. అదే వాళ్లను మహావేధిస్తున్నగాయం.

మేము ప్రొక్యూర్ మెంటుకు వ్యతిరేకులం కాము. ప్రొక్యూర్ మెంటు సరిగ్గా చెయ్యటంలేదని, అన్యాయం చేస్తున్నారని, ఆక్షేపిస్తున్నవారము. కావున మా వాదం జగ్గయ్యవల్ల పక్షపాతం చూపాదని, రైతుల వల్ల నీచంగా ప్రవర్తించటమన్నవారిని నష్టపరచరాదనేదే. ఇంకా రైతులిస్తామని చెప్పినదానికంటే తక్కువే వసూలు చేశారు.

ఇదే సువ్వంలో వెంకట్రెడ్డి, పిరాశిమపురం నాయుడో. అన్నరేపుం రామచంద్రారెడ్డి పోయివుంటే రైతులను హెచ్చరించి, రామమూర్తి కంటే 60 పుట్లుఎక్కువగా వసూలుచేసి శభాష్ అని పించుకొనవచ్చేవారు. ఈఅధికారిని బ్లాకుమార్కెట్ (జగ్గయ్యవిషయంతప్ప) పట్టుకొనేందుకి పెట్టి సువ్వం వెంకటరెడ్డిలాంటి వారిని యీకాలాలలో ప్రొక్యూర్ మెంటుకు పెడితే శేమగ్గా నడుస్తుంది, ఎక్కువ ధాన్యం వసూలవుతుంది.

గ్రామస్తులు కలెక్టరులో చెప్పుకొన్నప్పుడు ఆ గ్రామంవెళ్లి వారు చెప్పుకొనేదివిని సమరసపెట్టారు ఎంతబాగుండేది? మొత్తానికి అధికార్ల నిష్పక్షపాతం మారకుంటేమాత్రం ప్రొక్యూర్మెంటు అల్లరిపడిపోతది. రామమూర్తి హిందూమతాన్ని పొయ్య అరగమని ఏకవాక్యంగాకూడా మాట్లాడారట.

కలెక్టరుగారు మరొకటి తెలుసుకోవలె. రెండు రోజాలముందు జగ్గయ్యమనిషి అప్పాలపెళ్ళ పుట్టి 163 రూపాయలు అడిగిన పుదంతంగూడా అప్పాల వెళ్ళి విచారిస్తే తెలుస్తుంది.

ఇంకా మేంతెచ్చేది ధాన్యం యివ్వదగినంత వసూలు చెయ్యమని- రైతులను చక్కగా ట్రీట్ చెయ్యమని- పక్షపాతంతో చూడొద్దని, అధికార్ల కెంత బాధ్యతున్నదో మాకు అంతబాధ్యత వున్నది. ఆ దిశ్రమ్మశ్రీతోనే యీఅరణ్యరోదనమంతా చేయవలసి వచ్చింది. జరగబోయ్యే దానికైనా మా సలహాలు పాటిస్తే రక్ష్యం.

## కాలేజీఫలితాలు

బి. ఏ.

| సబ్జెక్టు | పరీక్షలకు కూర్చునవారు | ఉత్తీర్ణులైనవారు | నూటికి దామాషాన |
|---|---|---|---|
| ఇంగ్లీషు | 88 | 49 | 77½ |
| తెలుగు | 48 | 29 | 58 |
| సంస్కృతం | 4 | 1 | 25 |
| హిందీ | 7 | 4 | 57 |
| ఉరుదు | 8 | 6 | 88 |
| లెక్కలు | 23 | 18 | 89½ |
| చరిత్ర | 5 | 5 | 100 |
| అర్థశాస్త్రం | 37 | 33 | 87 |

ఇంటర్

| | | | |
|---|---|---|---|
| అన్నిపార్టులకు కూర్చున్నవారు | 320 | 96 | 30 |
| ఇంగ్లీషు | 347 | 180 | 52 |
| రెండవపార్టు | 348 | 221 | 63 |
| మూడవపార్టు | 276 | 127 | 46 |

• • •

బి ఏ.లో ఉర్దూలో ఒకరు, లెక్కలలో ముగ్గురు మొదటితరగతిలో ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీషు 2, తెలుగు 2, లెక్కలు 2 అర్థశాస్త్రంలో 3 డిస్టింక్షనులొచ్చాయి.

• • •

ఇంటర్‌లో 24 గురు మొదటితరగతిలో పాస య్యారు. గత పత్సరం 14 మొదటి తరగతులు మాత్రమేవచ్చాయి.

• • •

బి ఏ తరగతి లెక్కలలో వెంకటకృష్ణయ్యగారు డిపార్టుమెంటు హెడ్‌గావున్న గతవత్సరం ఒక డిస్టింక్షనుగూడా రాలేదుగదా, ఆవలు రిజల్ట్సు అధ్వాన్నంగా వుండినవి. ఈ సంవత్సరం నాగ స్వామిహావరావుగారి కృషిఫలితంగా 8 మొదటి తరగతులు, 2 రెండవతరగతులు వచ్చాయి.

• • •

పరభాష ఆంగ్లంలో నూటికి 77½ మంది ఉత్తీర్ణులైతే, మాతృభాషైన తెలుగులో నూటికి 58 మంది మాత్రమే పాసయ్యారు. ఏ తనిస్టులలో చూచండి, ఉపన్యాసకులలోపనానక్తి. విద్యార్థులకృషి రెండూ అధ్వాన్నంగా వున్నయ్యన్నందుకు తమించండి.

## లక్షదానం

వెంకొలని పెండ్లింట్లుతేని పెళ్ళకట్నాలు పంపా యిస్తారే మూంప్పేల వేణుగోపాలస్వామి! ఆయన రాయాహూ మూంధనామ్నిండి లక్షరూపాయలు నెవ కాలేజికి దానంచేసేట్టు వప్పుకున్నారట.

కొరవ 8 వ పేజీలో—


# ప్రతి దినం క్రొత్త సరుకు

ఈ పెండ్లింళ్ల హడావిడిలో కొత్త సరకుల మూటలు విప్పుటతోనే సరిపోతున్నది.

బెంగుళూరు — బెంగాలు సిల్కులు

నిన్న చూచినవి నేడులేవు.
అన్నీ ఫ్యాషను మార్పే!

చేనేత చీరలు మదురనుండి
స్పెషల్ రవాణా కొలబడుతున్నవి.

ఫేబ్రిక్సు, వాయిల్సు
చంద్రిలేఖ అందాన్ని మించియున్నవి.

★

బెనారసు
చీరలకు
మాత్రం
వుండే
ధరలమీద
నూటికి నలభై
తోస్తుడు



భారతీ మార్టు
నెల్లూరు మదరాసు

